నమస్తే తెలంగాణ
# నిపుణ III
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
శుక్రవారం 3 నవంబర్ 2023

రెండో జైన పరిషత్ ఎవరి అధ్యక్షతన ఎక్కడ జరిగింది?
క్షమాశ్రమణ – వల్లభి

తథాగతుడు, శాక్యముని ఎవరికి మారుపేర్లు?
బుద్ధుడు

బుద్ధునికి సాంఖ్య దర్శనం నేర్పిన గురువు పేరు?
అలారకలమ

బుద్ధునికి యోగాభ్యాసం నేర్పిన గురువు?
రుద్రలీ రామపుత్ర

# రుగ్వేదంలో ‘ఇనుము’ను సూచించడానికి వాడిన పదం?

## భారతదేశ చరిత్ర

**64.** కింది వాటిలోని ఏ వేదంలో పెళ్లి శ్లోకం ఉంది?
1. రుగ్వేదం 2. యజుర్వేదం
3. సామవేదం 4. పైవి ఏవీకావు

**65.** రుగ్వేద కాలంలో సర్వసాధారణమైన నేరం?
1. హత్య
2. ధాన్య దొంగతనం
3. పశువుల దొంగతనం
4. బంగారం దొంగిలించడం

**66.** వేదకాలం నాటి ఆర్యులు ఆచరణలో పెట్టిన అగ్నిహోమం క్రతువును ఏ ప్రాచీన నాగరికతకు చెందినవారు కూడా నిర్వహించారు?
1. రోమన్‌లు 2. గ్రీకులు
3. ఇరానియన్‌లు 4. పైవారందరూ

**67.** రుగ్వేదంలో పేర్కొన్న 10 మంది రాజుల యుద్ధం ఏ తెగల మధ్య జరిగింది?
1. భరతుల తెగకు రాజైన సుధామ, ఇతర తెగలకు చెందిన 10 మంది రాజుల మధ్య
2. ‘కురు’, ‘పాంచాల’ల మధ్య
3. ‘కురులకు’,‘పురులకు’ తెగకు చెందిన 10 మంది రాజులు
4. ‘భరతులకు’, ‘త్రిత్యులకు’ మధ్య

**68.** రుగ్వేద కాలం నాటి ప్రజలు ఆచరించని ‘వృత్తి’ లేదా ‘క్రాఫ్ట్’.
1. వడ్రంగి 2. నేతపని
3. ట్యానింగ్ 4. దంతం పని

**69.** మలివేదకాలంలో ఉన్న అధికారుల్లో కింది వాటిలో ఒకరి హోదా – అతడి విధి(శాఖ) సరిగ్గా జోడించండి?
1. సమాగ్రహిత – కోశాధికారి
2. భాగదూత–పన్నులు వసూలు చేసే కలెక్టర్
3. క్షత్రి – ప్రతీహరి (చాంబర్లిన్)
4. అధీకృత – పోలీస్ సూపరింటెండెంట్

**70.** వైదిక ఆర్యులు పండించిన ముఖ్యమైన ధాన్య రకం పేరు?
1. వృహి 2. ముగ్ధ
3. యవ 4. ఇక్షు

**71.** భారతీయ సంగీతానికి ఆధారమైన వేదం?
1. యజుర్వేదం 2. సామవేదం
3. రుక్‌వేదసంహిత 4. రుగ్వేదం

**72.** వైదిక సంస్కృతిలో సంపన్నుడిని సూచించడానికి వాడిన పదం?
1. గోమత్ 2. కులపా
3. విధాత 4. పైవేవీ కావు

**73.** వేదకాలం నాటి ప్రజాపతి ఎవరు?
1. పచ్చిక బయళ్లపై అధికారి
2. గూఢచారి వ్యవస్థపై అధికారి
3. గ్రామాధికారి
4. కుటుంబానికి పెద్ద

**74.** రుగ్వేదంలోని రుక్కుల సంఖ్య?
1. 1020 2. 1030
3. 1014 4. 1017

**75.** శుక్ల యజుర్వేదానికి అనుబంధంగా ఉన్న ‘శతపథ బ్రాహ్మణాన్ని’ రచించిన వారు?
1. హోత్రి పూజారులు
2. ఉద్గత్రి పూజారులు
3. అధ్వర్యు పూజారులు
4. మినిహా పూజారులు

**76.** మనకు లభ్యమవుతున్న ఉపనిషత్తులు ఎన్ని?
1. 300 2. 200
3. 100 4. 50

**77.** కౌశితకి అరణ్యకం ఏ వేదానికి అనుసంధితమైంది?
1. అధర్వణవేదం 2. కృష్ణ యజుర్వేదం
3. రుగ్వేదం 4. సామవేదం

**78.** ఏ విదుషీమణుల్లో ఒకరు వేదకాలానికి చెందని వారు?
1. గార్గి 2. మైత్రేయి
3. స్వయంవర 4. లోపాముద్ర



**79.** ఆర్యులు, ప్రాచీన ఇరానియన్లు ఆరాధించిన ఒకే దేవుడు?
1. సూర్యుడు 2. వరుణుడు
3. వాయువు 4. అగ్ని

**80.** ఆర్యులకు ఏ వైజ్ఞానిక శాస్త్రంలో ప్రావీణ్యత లేదు?
1. వైద్యశాస్త్రం, సర్జరీ
2. గణిత శాస్త్రం
3. రసాయన శాస్త్రం
4. ఖగోళ శాస్త్రం

**81.** వేదకాలానికి చెందిన ఏ విజ్ఞానశాస్త్ర శాఖ ఆధునిక మేధావుల ప్రశంసలు అందుకుంటూ ఉంది?
1. వైద్యశాస్త్రం 2. గణిత శాస్త్రం
3. జ్యోతిష్యం 4. ఖగోళశాస్త్రం

**82.** శ్రౌత సూత్రం ఏ విషయాన్ని గురించి చెబుతుంది?
1. గృహస్థ ఆశ్రమ సంప్రదాయాలు
2. మత సంబంధమైన ఆచారాలు
3. సంఘ నిబంధనలు
4. ఏవీ కావు

**83.** వేదకాలం నాటి ‘చతుర్వర్ణ వ్యవస్థ’ గురించి ఎందులో చర్చ జరిగింది?
1. యజుర్వేదం
2. రుగ్వేదంలోని పురుషసూక్తం
3. హిరణ్య గర్భ సూత్రం
4. శతపథ బ్రాహ్మణ్యం

**84.** కింది వాటిలో ఉపవేదంగా గుర్తించింది ఏది?
1. ఆయుర్వేదం 2. ధనుర్వేదం
3. గాంధర్వవేదం 4. వ్యాకరణ వేదం

**85.** కింది వాటిలో ఏది పురాణం కాదు?
1. వాయు పురాణం 2. లక్ష్మీ పురాణం
3. పద్మ పురాణం 4. విష్ణు పురాణం

**86.** వీటిలో ఏది వేదాంగాల్లో పురాణం కాదు?
1. వ్యాకరణం 2.జ్యోతిష్యం
3. నిరుక్తం 4. వచనం

**87.** రుగ్వేదకాలంలో గణరాజ్యాల మధ్య యుద్ధాలు దేని కోసం జరిగాయి?
1. కీర్తి 2. భూభాగం
3. బంగారు ఆభరణాలు
4. గోవులు

**88.** రుగ్వేదంలో ‘కపత్నిత్వం’ అంటే?
1. ఒక పురుషుడికి ఒక భార్య
2. ఒక పురుషుడికి ఇద్దరు భార్యలు
3. బాల వితంతువు
4. పునర్వివాహిత

**89.** వేదకాలంలో వాడుకలో ఉన్న ‘‘నియోగ’’ పదం దేన్ని సూచిస్తుంది?
1. సమాజంలో స్త్రీ హోదా
2. సమాజంలో దిగజారిన నైతిక విలువలు
3. సమాజంలో బానిసత్వ పద్ధతి
4. భర్తను కోల్పోయిన స్త్రీ తనకు ఒక కుమారుడు జన్మించే వరకు ఆమె బావగారితో కలిసి జీవించే పద్ధతి

**90.** ఉపనిషత్తులకు మరో పేరు?
1. కల్ప 2. వేదాంతం
3. శిక్ష 4. జ్యోతిష

**91.** వేదకాలంలో ‘పుషాన్’ అనే దేవత?
1. వృక్షాధిపతి
2. దుర్గాల రక్షకుడు
3. గ్రామ సంరక్షకుడు
4. పశు సంరక్షకుడు

**92.** రుగ్వేదంలో ‘ఇనుము’ను సూచించడానికి వాడిన పదం?
1. శ్యామ ఆయస్ 2. ఖనిజ వాయస
3. తామ్ర వాయస 4. ధరుస వాయస

**93.** వైదిక సాహిత్య రచన కాలాన్ని గురించి చర్చించిన పండితుడు?
1. వి.ఎ.స్మిత్ 2. ఆర్.పి.త్రివేది
3. మాక్స్‌ముల్లర్ 4. జాన్ మార్షల్

**94.** జతపరచండి.

| జాబితా I | జాబితా II |
|---|---|
| I. న్యాయం | ఎ. కపిలుడు |
| II. వైశేషిక | బి. పతంజలి |
| III. సాంఖ్య | సి. గౌతముడు |
| VI. యోగ | డి. కనాదుడు |

1. I–ఎ II–బి III–సి VI–ఎ
2. I–బి II–సి III–ఎ VI–డి
3. I–సి II–డి III–ఎ VI–బి
4. I–డి II–సి III– ఎ VI–బి

**95.** మలి వేదకాలం నాటికి రాజు అధికారాలు విశేషంగా బలపడినట్లు తెలిపే రచన?
1. ఇతిహాసాలు 2. శతపథ బ్రాహ్మణం
3. మనుస్మృతి
4. తైత్తిరీయ అరణ్యకం

**96.** కింది పదాల్లో ఒకదాని అర్థం యుద్ధం కానిది?
1. గోజాత 2. గోసు
3. గనిష్టి 4. గనేసన

**97.** మలివేదానికి చెందిన సుప్రసిద్ధ మహిళా విదుషీమణియైన ‘పాత్యవతి’కి గల బిరుదు?
1. లక్ష్మి 2. గాయత్రి
3. సరస్వతి 4. మహామణిపూస

**98.**యాజ్ఞవల్క్యునితో వేదాంతం, మత విషయాల్లో వాదించిన స్త్రీ మేధావి?
1. పాత్యవతి 2. గార్గి
3. లోపాముద్ర 4. అపాల

**99.** వేదాల్లో ఒకదానిలో వివిధ రకాల వ్యాధుల ప్రస్తావన ఉంది?
1. రుగ్వేదం 2. యజుర్వేదం
3. సామవేదం 4. అధర్వణవేదం

**100.** మలివేదకాలంలో ‘కుసిదిన్’ అనే పదం ఎవరిని సూచించడానికి వాడారు?
1. గోహత్య చేసిన వాడిని
2. పిత్రు హంతకుణ్ని
3. అప్పు తీసుకున్నవాణ్ని
4. అప్పు తీసుకుని పారిపోయిన వాణ్ని

**101.** సుప్రసిద్ధజైన తీర్థంకరులైన ‘రుషభనాథుడు’, ‘అరిష్టనేమి’ల పేర్లు ఏ వేదాల్లో చెప్పారు?
1. రుగ్వేదం 2. యజుర్వేదం
3. సామవేదం 4. అధర్వణవేదం

**గ్రూప్స్/డీఎస్సీ ప్రత్యేకం**

**102.** ‘విష్ణుపురాణం’, ‘భగవత్ పురాణం’ల ప్రకారం జైనుల సంప్రదాయం ప్రకారం తొలి తీర్థంకరుడైన రుషభనాథుడు కింది దేవతల్లో ఎవరి ప్రతిరూపం?
1. బృహస్పతి 2. ఏకనాథుడు
3. శివుడు 4. నారాయణుడు

**103.** వర్ధమాన మహావీరుడి జన్మస్థానమైన ‘‘కుండ్రగ్రామం’’ ఆధునిక భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఉంది?
1. బిహార్ 2. మధ్యప్రదేశ్
3. రాజస్థాన్ 4. హిమాచల్‌ప్రదేశ్

**104.** మహావీరుని తల్లి ‘త్రిశాల’ ఏ రాజకుమార్తె?
1. ఉజ్జయిని 2. కోసల
3. వైశాలి 4. మగధ

**105.** మహావీరుడు ఏ భాషలో బోధించాడు?
1. అర్ధమాగధి 2. మాగధి
3. సూరసేని 4. అపభ్రంస

**106.** పార్శ్వనాథుడు జైనులకు ఎన్నో గురువు?
1. 20 2. 21 3. 23 4. 24

**107.** ‘అజీవక శాఖను’ స్థాపించిన వారెవరు?
1. పూర్ణ కస్సప
2. నాగార్జునుడు
3. మక్కాలి ఘోసల
4. అజితకేష్ కంబలిన్

**108.** ‘అజీవక’ శాఖవారు ఏ చెట్టును దైవంగా భావించి ఆరాధిస్తారు?
1. అశోకవృక్షం 2. వేపచెట్టు
3. మామిడిచెట్టు 4. తులసిచెట్టు

**109.** సంపూర్ణ పూర్వ నిర్ణయ వాదాన్ని విశ్వసించినవారు?
1. భాగవతులు 2. శూన్యవాదులు
3. అజీవకులు 4. పాశుపతులు

**110.** మహావీరుడు ఏ నగరంలో మరణించాడు?
1. పావాపురి 2. హస్తినాపురి
3. మధుర 4. కామరూప

**111.** ‘చేతనాచేతనాలన్నీ జీవులే’ అని నమ్మిన వారు?
1. జైనులు 2. బౌద్ధులు
3. శైవులు 4. వైష్ణవులు

**112.** ‘శుద్ధశీల’ లేదా ‘కేవలావస్థ’ అంటే?
1. జనన మరణాల చక్రం ఆగిపోవడం
2. సమాజంలో అన్ని వర్గాలు సమానమవడం
3. శాంతి–అహింసల ఆచరణ
4. దుఃఖలేశం లేని అనంత సౌఖ్యం లేదా మోక్షం

**113.** తొలి జైన పరిషత్ ఏ రాజు కాలంలో జరిగింది?
1. చంద్రగుప్త మౌర్యుడి కాలంలో
2. అశోకుడి కాలంలో
3. ధననందుడి కాలంలో
4. మహాపద్మనందుడి కాలంలో

**114.** జైన మతాన్ని ఆదరించిన కళింగాధీశుడు ఎవరు?
1. చంద్రగుప్తుడు 2. అశోకుడు
3. కనిష్కుడు 4. ఖారవేలుడు

**115.** క్రీ.శ. ఒకటో శతాబ్దం నాటికి జైనమతం రెండు శాఖలుగా విడిపోయింది. ఇందులో మహావీరుడు సమర్థించిన శాఖ?
1. శ్వేతాంబర 2. దిగంబర
3. హీనయాన 4. అజీవక

**116.** జైన తీర్థంకరుల ప్రతిమలు ఎక్కడ కనబడతాయి?
1. బాదామి – అయ్యహోల్
2. బాదామి – నాసిక్
3. బాదామి – మహాబలిపురం
4. శ్రావణ బెళగొళ – బాదామి

**117.** జైనమతాన్ని ఆదరించిన బాదామి చాళుక్యరాజు?
1. రెండో విక్రమాదిత్యుడు
2. అమ్మరాజు
3. భీమ 4. బాడప

**118.** క్రీ.శ.12వ శతాబ్దంలో గుజరాత్‌లో జైనమతాన్ని ప్రచారం చేసిన రాజు?
1. నీతిమార్గ 2. సుభద్ర
3. సిద్ధరాజ జయసిన్హ
4. మాధవ సోలంకి

**119.** ‘తేరపంతీలు’, ‘సమైయాస్’ ఏ మతంలోని శాఖలు?
1. హిందూమతం 2. బౌద్ధమతం
3. అద్వైతం 4. జైనమతం

**120.** మహావీరుని అనుచరులను ఏ పేరుతో పిలుస్తారు?
1. విగ్రంథులు 2. పురులు
3. కురులు 4. బోధకులు

**121.** జైన పండితులైన భద్రబాహు, స్థూలభద్రుల విబేధాల ఫలితంగా జైనమతం?
1. రెండు శాఖలుగా చీలింది
2. 4 శాఖలుగా
3. ఉత్తరపథంలో అంతరించింది
4. దక్షిణ పథంలో వ్యాపించింది

**122.** సుప్రసిద్ధ జైన పండితుడు కలకాచార్యులు ఏ రాజ్యానికి చెందినవాడు?
1. మగధ 2. వంగ
3. వైశాలీ 4. ఉజ్జయిని

**123.** ‘కల్పసూత్ర’మనే సుప్రసిద్ధ జైన గ్రంథ కర్త ఎవరు?
1. కలకాచార్యులు 2. మహావీరుడు
3. సుబంధు 4. భద్రబాహుడు

**124.** మహావీరుడి తర్వాత గొప్ప జైనమతాచార్యుడు?
1. భద్రబాహు 2. సంభూత విజయ
3. స్థూలభద్ర 4. హేమచంద్ర

**125.** ‘రత్నమాలిక’ అనే ప్రసిద్ధ జైనగ్రంథ రచయిత?
1. భద్రబాహు 2. సుబంధు
3. ఖారవేలుడు 4. అమోఘవర్షుడు

**126.** శ్వేతాంబర జైన శాఖకు నాయకుడు?
1. హేమచంద్ర 2. స్థూలభద్రుడు
3. భద్రబాహు 4. ఎవరూ కాదు

**127.** జైన మత సిద్ధాంతాలకు మహావీరుడు చేర్చిన ముఖ్యసూత్రమేది?
1. అహింస 2. సత్యం
3. బ్రహ్మచర్యం 4. అస్తేయం

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 64–1 | 65–3 | 66–3 | 67–1 |
| 68–4 | 69–3 | 70–3 | 71–2 |
| 72–1 | 73–1 | 74–4 | 75–3 |
| 76–1 | 77–3 | 78–3 | 79–4 |
| 80–3 | 81–2 | 82–2 | 83–2 |
| 84–4 | 85–2 | 86–4 | 87–4 |
| 88–1 | 89–4 | 90–2 | 91–4 |
| 92–1 | 93–3 | 94–3 | 95–2 |
| 96–1 | 97–3 | 98–2 | 99–4 |
| 100–3 | 101–1 | 102–4 | 103–1 |
| 104–3 | 105–1 | 106–3 | 107–3 |
| 108–1 | 109–3 | 110–1 | 111–1 |
| 112–4 | 113–1 | 114–4 | 115–2 |
| 116–1 | 117–1 | 118–3 | 119–4 |
| 120–1 | 121–1 | 122–4 | 123–4 |
| 124–2 | 125–4 | 126–2 | 127–3 |

తెలుగు అకాడమీ సౌజన్యంతో